మామునూరు ఏసీపీ ఆఫీస్ తనిఖీ

ఏసీపీ ఆఫీస్‌ను తనిఖీ చేస్తున్న సీపీ

సుబేదారి, ఆగస్టు 17 : మామునూరు ఏసీపీ కార్యాలయాన్ని పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా శనివారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏసీపీ తిరుమతి, మామునూరు, గీసుగొండ, ఎనుమాముల, సంగెం, పర్వతగిరి సీఐలతో సీపీ మాట్లాడారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని, 100 కాల్స్ ఫిర్యాదులపై స్టేషన్ అధికారి తక్షణమే స్పందించాలని, స్టేషన్‌కు వచ్చే బాధితులతో మర్యాదగా ఉండాలని ఆదేశించారు. నేరాల నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం ఏసీపీ కార్యాలయ ఆవరణలో సీపీ మొక్క నాటారు. ఈస్ట్‌జోన్ డీసీపీ రవీందర్ ఉన్నారు.

షటర్స్ లిఫ్టింగ్ దొంగ అరెస్ట్

అరెస్ట్ చూపిస్తున్న ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణరెడ్డి

సుబేదారి, ఆగస్టు 17 : రాత్రి సమయంలో మూసి ఉన్న షాపుల షటర్స్ తెరిచి దొంగతనాలకు పాల్పడిన వ్యక్తిని సుబేదారి పోలీసులు అరెస్ట్ చేశారు. శనివారం సుబేదారి పోలీసు స్టేషన్‌లో సీఐ సత్యనారాయణరెడ్డి వివరాలు వెల్లడించారు. హంటర్ రోడ్డుకు చెందిన భూత రాజు సందీప్ జల్సాలకు అలవాటుపడి రాత్రి సమయాల్లో వరంగల్, హైదరాబాద్‌లో ఐదు చోట్ల మూసి ఉన్న షాపుల షటర్స్ తాళాలు పగలగొట్టి రూ.4.5లక్షలు, మూడు బైక్‌లు, మూడు సెల్‌ఫోన్లు చోరీ చేశాడు. ఈ కేసుల్లో కొద్దిరోజుల క్రితమే జైలుకు వెళ్లి వచ్చాడు. మళ్లీ హంటర్ రోడ్డులోని ఓ షాప్‌లో దొంగతనానికి ప్రయత్నిస్తుండగా సందీప్‌ను అరెస్ట్ చేశామని సీఐ తెలిపారు.

నేడు జిల్లా స్థాయి బాస్కెట్‌బాల్ ఎంపిక పోటీలు

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 17 : హనుమకొండ డిస్ట్రిక్ బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్-16 బాలబాలికల బాస్కెట్‌బాల్ జట్టు ఎంపిక పోటీలు ఆదివారం సెయింట్ గ్యాబ్రియల్స్ హైస్కూల్‌లో నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి రాజు, ప్రధాన కార్యదర్శి డోలి సాంబయ్య తెలిపారు. క్రీడాకారులు సాయంత్రం 4.30 గంటలకు సెయింట్ గ్యాబ్రియల్స్ మైదానంలో హాజరుకావాలని, 1-1-2008 తర్వాత పుట్టిన క్రీడాకారులు మాత్రమే అర్హులన్నారు. ఒరిజినల్ ఆధార్‌కార్డు, జనన ధ్రువీకరణ పత్రంతో హాజరుకావాలన్నారు. ఇందులో ఎంపికైన వారు ఈ నెల 25, 26న మహబూబ్‌నగర్‌లో జరుగనున్న యూత్ బాస్కెట్‌బాల్ రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని, ఇతర వివరాలకు 8328449263 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

'ప్రభుత్వ భూమిని రక్షించాలి'

కాజీపేట, ఆగస్టు 17 : న్యూ శాయంపేట కందుల బండ ప్రాంతంలోని సర్వే నంబర్ 579లో గల ప్రభుత్వ భూమిని కబ్జాదారుల నుంచి రక్షించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి కోరారు. తహసీల్దార్ భావ్‌సింగ్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కందులబండ ప్రాంతంలోని ప్రభుత్వ భూమిలో కొందరు గుడిసెలు వేయించారన్నారు. సాంబయ్య, రమేశ్ పాల్గొన్నారు.

ఎంపీపీఎస్‌లో ఘనంగా రక్షాబంధన్

పాఠశాలలో రాఖీలు కడుతున్న విద్యార్థులు

ఆత్మకూరు, ఆగస్టు 17 : ఎంపీపీఎస్ ఆత్మకూరు (గొల్లవాడ) పాఠశాలలో శనివారం రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం పెండెం రాజు మాట్లాడుతూ.. పాఠశాల స్థాయి నుంచి విద్యార్థుల్లో నైతిక విలువలు, సమాజంపై గౌరవాన్ని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరసింహస్వామి, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.
NTW-318996

FOR SALE

★Shop in Auto Nagar 45 Lakhs (Rs. 9000/- Getting Rent), House in Kasibugga 45 Lakhs (Rs. 6,200/- Getting Rent). Cont: 9492199961.
NTW-314865

★3 Floor building for sale. With clear title on Karimnagar Highway, 3500 Sft. Built-in Area 202 Sq.fts, Bheemaram, Hanamkonda. Cont. Cell: 9989928919
NTW-17198

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325790-All

SSC MEMO MISSING

★ I am Chinthakula Akshayraj. I lost my 10th SSC Memo in house shifting near KNL Reddy Colony to Vijaypal Colony. 10th SSC Roll No: 2212102884 R/o 2-7-1388 Vijaypal Colony Road No. 3, subedari, Hanamkonda. If anyone know's please contact Cell: 7815894389.
NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618

WARANAGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

హనుమకొండ : కాకోజీ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న భారత జాతీయ మహిళా సమాఖ్య బాధ్యులు

హనుమకొండ చౌరస్తా : జీఎంహెచ్ ఎదుట నిరసన తెలుపుతున్న వైద్యులు, నర్సులు

పరకాల : సివిల్ దవాఖానలో నిరసన వ్యక్తం చేస్తున్న వైద్యులు, సిబ్బంది

కోల్‌కతా ఘటనపై నిరసనల వెల్లువ

- ధర్నాలు, రాస్తారోకోలు చేసిన వైద్యులు, సిబ్బంది
- వైద్యురాలిపై లైంగికదాడి బాధాకరం
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్

మడికొండ : రాస్తారోకో చేస్తున్న దాస్యం వినయ్‌భాస్కర్, కార్పొరేటర్లు

నమస్తేతెలంగాణ నెట్‌వర్క్, ఆగస్టు 17: కోల్‌కతాలో వైద్యురాలిపై జరిగిన లైంగికదాడి ఘటనపై జిల్లా వ్యాప్తంగా శనివారం నిరసనలు వెల్లువెత్తాయి. ఈ సందర్భంగా అన్ని దవాఖానల్లో వైద్యసిబ్బంది నిరసన తెలిపారు. పలు చోట్ల రాస్తారోకోలు చేశారు. మడికొండలో జరిగిన నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ పాల్గొన్నారు. వైద్యురాలిపై లైంగికదాడి బాధాకరమన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత తీసుకోవాలన్నారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా వైద్యులు చేస్తున్న నిరసనలు, దీక్షలకు మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆవాల రాధికారెడ్డి, బొంగు అశోక్ యాదవ్, చెన్నం మధు, సంకు నర్సింగ్, సోదా కిరణ్, రాజు నాయక్, మాజీ కార్పొరేటర్లు నార్లగిరి రమేశ్, జోరిక రమేశ్, నాయకులు పులి రజినీకాంత్, నరేడ్ల శ్రీధర్, రఘు, గబ్బెట శ్రీనివాస్, బుద్దె వెంకన్న, రమేశ్, పోలెపల్లి రామ్మూర్తి, గండు అశోక్, విద్యార్థి నాయకులు వీర స్వామి, రాకేశ్‌యాదవ్ పాల్గొన్నారు. అలాగే, నక్కలగుట్టలోని కాకోజీ విగ్రహం వద్ద జాతీయ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మంచాల రమ అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి పాల్గొని నిందితుడిని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు రాసమల్ల దీన, టీ మమత, బి అనిత, వీరలక్ష్మి, భూక్య స్వరూప, కనకలక్ష్మి, గట్టమ్మ, సుజాత, మంద రాజమ్మ పాల్గొన్నారు. తెలంగాణ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి దవాఖాన(జీఎంహెచ్)లో నిరసన చేపట్టారు. ప్రొఫెసర్ డాక్టర్ రాజేశ్వరి, ఆర్ఎంవో డాక్టర్ అంబరీష్, నర్సింగ్, సూపరిండెంట్ దయాశీల, నర్సులు పాల్గొన్నారు. అలాగే, అజరా హాస్పిటల్ వద్ద సిబ్బంది నిరసన తెలిపారు. పరకాలలోని ప్రభుత్వ సివిల్ దవాఖానలో సూపరిండెంట్ డాక్టర్ గౌతమ్ చౌహాన్ ఆధ్వర్యంలో వైద్యులు, సిబ్బంది నిరసన తెలిపారు. ఆత్మకూరు పీహెచ్‌సీలో వైద్యాధికారులు, సిబ్బంది నల్లబ్యాడ్జిలతో నిరసన తెలిపారు. వైద్యాధికారులు స్పందన, చైతన్య, సిబ్బంది పాల్గొన్నారు. దామెర పీహెచ్‌సీలో మధ్యాహ్నం నిరసన తెలిపారు. వైద్యులు మంజుల, మహేంద్ర, హెచ్ఈవో అశోక్ బాబు, పీహెచ్ఎన్ లీల పాల్గొన్నారు. హసన్‌పర్తి పీహెచ్‌సీలో నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. వైద్యులు మహేందర్, మహేశ్, అనిల్‌రెడ్డి, సురేశ్, విజయారెడ్డి పాల్గొన్నారు. కమలాపూర్‌లోని 30 పడకల దవాఖానలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్లు నరేశ్, ప్రియాంక, రాంబాబు, విజిత, వరుణ్, సిబ్బంది పాల్గొన్నారు.

కమలాపూర్ : 30 పడకల దవాఖానలో..

హసన్‌పర్తి : పీహెచ్‌సీలో నిరసన తెలుపుతున్న వైద్యులు

ఆత్మకూరు : పీహెచ్‌సీలో నిరసన తెలుపుతున్న సిబ్బంది

'లయన్స్' సేవలను గ్రామాలకు విస్తరించాలి

మడికొండ, ఆగస్టు 17 : 'లయన్స్' చేపడుతున్న సేవలను గ్రామాలకు విస్తరించాలని లయన్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ గన్నమనేని బాబు రావు పిలుపునిచ్చారు. మడికొండలోని రెడ్డి కన్వెన్షన్‌లో సంకల్ప్ పేరిట శనివారం రాత్రి 320ఎఫ్ లయన్స్ జిల్లా 9వ ఇన్‌స్టాలేషన్ వేడుకలు జరిగాయి. ఉమ్మడి జిల్లాకు చెందిన సుమారు 80 మంది ప్రతినిధులు హాజరయ్యారు. జిల్లా గవర్నర్ కుందూరు వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గ్యాట్ ఏరియా లీడర్ పీఐడీ సునీల్ కుమార్ లయన్స్ నూతన నాయకులతో ప్రమాణ స్వీకారం చేయించారు. గవర్నర్‌గా కుందూరు వెంకటరెడ్డి, ఎఫ్వీడీజీగా డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య, ఎస్వీడీజీగా నరహరి సుధాకర్‌రెడ్డి, డీసీఎస్‌గా సయ్యద్ హబీబ్, డీసీటీగా నివేదితారెడ్డి ప్రమాణం చేశారు. జిల్లా కేబినెట్‌లో రీజియన్ చైర్మన్‌గా పెద్ది రేవతి, రాజిరెడ్డి, కోదండపాణి, డాక్టర్ సురేశ్‌కుమార్, మర్యాల యాదిరెడ్డి, వెంకట్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి జోన్ చైర్మన్‌గా మరో 22 మంది నాయకులు సైతం ప్రమాణం చేశారు. కటంకూరి రాంగోపాల్ రెడ్డి, జనగామ అంజిరెడ్డి, డాక్టర్ అజిత్, హరి కిషన్‌రెడ్డి, పెద్ది వెంకటనారాయణగౌడ్, నరేందర్, పాము శ్రీనివాస్, ప్రొఫెసర్ దయాకర్‌రావు కేబినెట్ సభ్యులుగా ప్రమాణం చేశారు. కార్యక్రమానికి వేణుమాధవ్‌రావు మాస్టర్ ఆఫ్ సెర్మనీగా వ్యవహరించారు. కార్యక్రమంలో ఏరియా నాయకులు, హైకోర్టు న్యాయవాది దీపక్ భట్టాచార్జి, నరేందర్ రెడ్డి, మల్టీపుల్ కౌన్సిల్ చైర్మన్ హనుమాండ్ల రాజిరెడ్డి, కార్యదర్శి వెంకటేశ్వరరావు, మల్టీపుల్ పూర్వ చైర్మన్ మోహన్ పాల్గొన్నారు.

కోళ్ల ఫారాలను మూసేయాలి

ఆత్మకూరు, ఆగస్టు 17 : నీరుకుళ్ల గ్రామ శివారులో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న కోళ్ల ఫారాలను మూసివేయాలని, లేకపోతే ఆందోళన చేస్తామని రైతులు, గ్రామస్తులు శనివారం విచారణ కోసం వచ్చిన జిల్లా పశు వైద్యాధికారి వెంకటనారాయణకు వివరించారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు మూడు రోజుల నుంచి వివిధ శాఖల అధికారులు కోళ్ల ఫారమ్స్‌పై విచారిస్తున్నారు. ఈ క్రమంలో జిల్లా పశువైద్యాధికారికి కోళ్ల ఫారమ్స్ వల్ల తాము పడుతున్న ఇబ్బందులను చెప్పారు.

కార్మికులకు వేతనాలు ఇవ్వాలి

హసన్‌పర్తి, ఆగస్టు 17 : ప్రతి నెలా 5వ తేదీన పారిశుధ్య, స్వచ్ఛ ఆటో, మలేరియా, హార్టికల్చర్ కార్మికులకు వేతనాలు ఇవ్వాలని గ్రేటర్ 55, 66 డివిజన్లలోని పారిశుధ్య కార్మికులు శనివారం హసన్‌పర్తిలో నిరసన చేపట్టారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పుల్ల అశోక్ హాజరై వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో పని చేస్తున్న కార్మికులకు నెల నెలా వేతనాలు, పనిముట్లు, పరికరాలు, యూనిఫామ్స్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని దుయ్యబట్టారు. కార్మికులపై పనిభారం తగ్గించి ప్రతి నెలా 5న వేతానాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకపోతే సెప్టెంబర్ 6 నుంచి సమ్మె చేయనున్నట్లు హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ మున్సిపల్ మండలాధ్యక్షుడు సురేశ్, కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు.

రైతుల నుంచి వినతుల స్వీకరణ

దామెర, ఆగస్టు 17 : మండలంలో రుణమాఫీ కాని రైతుల నుంచి శనివారం వినతులు స్వీకరించామని ఏవో శ్రీనివాస్ తెలిపారు. దామెర రైతువేదికలో రుణమాఫీ కాని రైతుల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశామన్నారు. కోగిల్వాయి, లాద్దెళ్ల, సింగరాజుపల్లి, దామెర, ఊరుగొండ, సీతారాంపురం, పులుకూర్తి, పసరగొండ గ్రామాలకు చెందిన కొంత మంది రైతులకు చిన్నచిన్న కారణాలతో రుణమాఫీ జరగకపోవడంపై జిల్లా ఉన్నతాధికారులకు నివేదించామన్నారు. రుణమాఫీ కాని రైతులు వెంటనే సంప్రదించాలని ఏవో కోరారు.

పారదర్శకంగా పీహెచ్‌డీ ప్రవేశాలు చేపట్టాలి

వర్సిటీ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో ఇన్‌చార్జి వీసీ కరుణ

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న వర్సిటీ అధికారులు

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 17 : పారదర్శకంగా పీహెచ్‌డీ ప్రవేశాలు చేపట్టాలని కేయూ ఇన్‌చార్జి వీసీ వాకాటి కరుణ వర్సిటీ అధికారులను ఆదేశించారు. శనివారం ఆమె వివిధ విభాగాల డీన్లు, విభాగాధిపతులు, పాత్యప్రణాళికా అధ్యక్షులతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ప్రవేశాల ప్రక్రియను వారం రోజుల్లో పూర్తి చేయాలని, మెరిట్ లిస్టును కూడా ప్రకటించాలని ఆదేశించారు. మార్చి 31లోపు ఉన్న ఖాళీలను చూపాలని, వాటికి సంబంధించిన అనుమతులు పాలక మండలి సమావేశంలో తీసుకున్నట్లు, ఉత్తర్వులు కూడా జారీ చేసినట్లు రిజిస్ట్రార్ మల్లారెడ్డి వెల్లడించారు. డీన్‌లు, విభాగాధిపతులు, పాత్యప్రణాళికా అధ్యక్షులు లేవనెత్తిన సందేహాలను ఆమె నివృత్తి చేశారు. సోషల్ సైన్స్ విభాగ డీన్ ప్రొఫెసర్ మనోహర్, ఆర్ట్స్ విభాగాల డీన్ జ్యోతి, విద్యావిభాగ డీన్ రామనాథకిషన్, ఇంజినీరింగ్, లా, సైన్సు విభాగాల డీన్‌లు ప్రొఫెసర్ సదానందం, శ్రీనివాస్, హనుమంత్, అకడమిక్ సహాయ రిజిస్ట్రార్ కోలా శంకర్ పాల్గొన్నారు.

గురుకులాలు మేధోసంపత్తి నిలయాలు

- ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి
- ముగిసిన ఎంజేపీ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు

మాట్లాడుతున్న సిరికొండ మధుసూదనాచారి

శాయంపేట ఆగస్ట్ 17 : గురుకులాలు మేధోసంపత్తి నిలయాలని, అద్భుత ప్రతిభ గల విద్యార్థులను తయారు చేస్తున్నాయని మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. శాయంపేటలోని మహాత్మా జ్యోతిరావు పూలే బాలుర గురుకులం సిల్వర్ జూబ్లీ ఉత్సవాలకు శనివారం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ ఎంజేపీ గురుకులాల కార్యదర్శి కృష్ణమోహన్, తెలంగాణ ఎంజేపీ గురుకులాల పూర్వ కార్యదర్శి మల్లయ్య భట్టు అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను స్పీకర్‌గా ఉన్నప్పుడు మొగుళ్లపల్లిలో నిర్మించిన ఎంజేపీ ఎందరికో ఆదర్శంగా నిలిచిందన్నారు. శాయంపేట గురుకులం 25 ఏళ్లు పూర్తి చేసుకోవడం అభినందనీయమన్నారు. గత ప్రభుత్వం గురుకులాలకు పెద్దపీట వేసి ప్రతిభ గల విద్యార్థులను తయారు చేసిందన్నారు. ఇటీవల ఒలింపిక్స్‌లో భారతదేశం 70వ స్థానంలో ఉండడం బాధించిందన్నారు. కేవలం 50 లక్షల జనాభా ఉన్న సింగపూర్ వంటి దేశం అద్భుతమైన ప్రతిభ పాటవాలతో సుసంపన్నంగా ఉండడం గమనించాలన్నారు. గురుకులల్లో చదివిన ప్రతి విద్యార్థి బాధ్యతగా వ్యవహరించి, వాటి అభివృద్ధికి సహకరించాలని కోరారు. అనంతరం అతిథులను నిర్వాహకులు సత్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రేవతి, నిర్వహణ కమిటీ కోఆర్డినేటర్ ఓం బ్రహ్మం, నాగరాజు పాల్గొన్నారు.

డ్రాపౌట్స్‌కు 'ఓపెన్ స్కూల్' వరం : ఎమ్మెల్యే నాయిని

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 17 : సార్వత్రిక విద్య ఎంతో సులభమైనదని, డ్రాపౌట్స్‌కి వరం లాంటిదని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. ఓపెన్ స్కూల్ విద్యపై అవగాహనలో భాగంగా శనివారం హనుమకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఓపెన్ టెన్త్, ఇంటర్లో ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్లు, బ్రోచర్లను ఓపెన్ స్కూల్ ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ మురాల శంకర్ రావుతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చదువు మానివేసిన వారు తమ విద్యార్హతలు పెంపొందించుకునేందుకు ఆదివారాలు, సెలవు దినాల్లో తరగతులకు హాజరై కోర్సు పూర్తి చేయొచ్చన్నారు. కోఆర్డినేటర్ మాట్లాడుతూ.. ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో ప్రవేశాలు పొందేఅభ్యర్థులు అధ్యయన కేంద్రాల కోఆర్డినేటర్లను సంప్రదించి వారి సూచనల మేరకు ఆన్‌లైన్‌లో సంబంధిత రుసుం చెల్లించి ప్రవేశాలు పొందాలన్నారు. ప్రవేశాలకు సెప్టెంబర్ 10న చివరి తేదీ అని, దూరవిద్యా విధానంలో తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ఓపెన్ ఎస్ఎస్‌సీ, ఇంటర్ కోర్సుల్లో డ్రాపౌట్ విద్యార్థులు అందరు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో వాడికరి శ్రీకాంత్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల నియంత్రణకు కృషి చేయాలి

ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో లలితాదేవి

సమావేశంలో పాల్గొన్న డాక్టర్ లలితాదేవి

హనుమకొండ, ఆగస్టు 17 : జిల్లాలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్ల డాక్టర్లు, సిబ్బంది కృషి చేయాలని ఇన్‌చార్జి డిఎంహెచ్‌వో లలితాదేవి సూచించారు. శనివారం వైద్యాధికారులతో నిర్వహించిన జూమ్ సమావేశంలో జిల్లాలో నమోదైన జ్వరాలు, మలేరియా, డెంగీ పాజిటివ్ వివరాలు గురించి పీహెచ్‌సీల వారీగా సమీక్షించారు. జులై 25వ తేదీ నుంచి నిర్వహిస్తున్న జ్వర సర్వేను కొనసాగించాలని, ప్రతి రోజూ 25 ఇండ్లను సందర్శించాలని, ఎక్కువ జ్వరాలు నమోదైన గ్రామాల్లో ప్రత్యేకంగా మెడికల్ క్యాంపులు నిర్వహించాలని ఆదేశించారు. మలేరియా, డెంగీ పాజిటివ్ వచ్చిన గ్రామాల్లో స్ప్రే చేయాలని, ఫాలోఅప్ సేవలు అందించాలన్నారు. జ్వరాలతో బాధపడుతున్న వారికి చికిత్స అందించి మూడు రోజుల వరకు గమనించాలని, అవసరమైన వారిని పెద్ద దవాఖానలకు రెఫర్ చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ విద్యార్థులకు ఆర్‌బీఎస్‌కే టీంలతో కలిసి పరీక్షలు నిర్వహించాలన్నారు. పంచాయతీలు, పట్టణ పరిధిలో కార్పొరేషన్ వారితో కలిసి లార్వా నిర్మూలన చర్యలు చేపట్టాలన్నారు. ర్యాపిడ్ టెస్ట్‌తో పాజిటివ్ వచ్చిన వారి నమూనాను ఎంజీఎంకు ఎలీసా టెస్ట్ కోసం పంపించాలని సూచించారు. పీహెచ్‌సీల్లో అత్యవసర మందులు, టెస్టింగ్ కిట్స్, యాంటీ స్నేక్ వెనమ్ ఇంజిక్షన్లను అందుబాటులో ఉంచాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీఎంహెచ్‌వో మదన్మోహన్‌రావు, ఎన్సీడీ ఇన్‌చార్జి ఇఫ్తికర్ అహ్మద్, డాక్టర్లు నాగరాజు, నవీన్, డెమో అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్

వీసీలో కలెక్టర్ ప్రావీణ్య, అధికారులు

హనుమకొండ, ఆగస్టు 17 : పోడు భూముల అంశంపై మంత్రులు కొండా సురేఖ, సీతక్క, ఒటరు జాబితా సవరణ-2025పై రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి హైదరాబాద్ నుంచి శనివారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టర్ ప్రావీణ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ.. ఓటరు నమోదు దరఖాస్తులు 1,100 పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. జిల్లాలో ఓటరు నమోదుకు సంబంధించిన సిబ్బంది అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. వీసీలో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, డీఎఫ్‌వో లావణ్య, గిరిజన సంక్షేమ శాఖ అధికారి ప్రేమలత, రెవెన్యూ డివిజనల్ అధికారులు వెంకటేశ్వర్లు, నారాయణ పాల్గొన్నారు.

దామెరలో స్థలాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో, ఏసీపీ

త్వరలోనే ఆఫీసులకు పక్కా భవనాలు

దామెర, ఆగస్టు 17 : మండల పరిషత్ కార్యాలయంతో పాటు పోలీస్‌స్టేషన్‌కు పక్కా భవనాలను త్వరలో నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పరకాల ఆర్డీవో కన్నం నారాయణ, ఏసీపీ కిశోర్‌కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో కాసర్ల వంశస్తులు ప్రభుత్వానికి దానం చేసిన భూమిని పరిశీలించారు. రోడ్డుకు ఆనుకుని ఉండే స్థలంలో పోలీస్‌స్టేషన్, రైతు వేదిక పక్కన ఎంపీడీవో కార్యాలయం నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. తహసీల్దార్ జ్యోతివరలక్ష్మీదేవి, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ ఖురేషి, సంపత్, ఆర్ఐ భాస్కర్‌రెడ్డి, ఎస్సై అశోక్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్లకు మెమోలు జారీ

ఆత్మకూరు, ఆగస్టు 17 : గూడెప్పాడ్‌లోని అంగన్‌వాడీ కేంద్రాలను శనివారం సూపర్‌వైజర్ పద్మావతి తనిఖీ చేశారు. ఇద్దరు అంగన్‌వాడీ టీచర్లు సీహెచ్ చంద్రకళ, కే రాజేశ్వరీ ఎలాంటి సమాచారం లేకుండా విధులకు గైర్హాజర్ కావడంతో మెమోలు జారీ చేసినట్లు తెలిపారు.

పశువుల్లో లంపీస్కిన్ కలకలం

శాయంపేట, ఆగస్టు 17 : లంపీ స్కిన్ వ్యాధి పశువులకు సోకుతుండడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సూర్యనాయక్ తండాలో ఓ రైతుకు చెందిన ఆవుకు లంపీ స్కిన్ వ్యాధి సోకింది. కొద్దిరోజులుగా ఆవుకు శరీరంపై భారీగా బొబ్బలు, పొక్కులు వచ్చాయి. ఆవు పూర్తిగా నీరసించిపోయి ఏమీ తినకుండా అస్వస్థతకు గురైంది. పశువైద్యాధికారులు పరిశీలించి లంపీస్కిన్ వ్యాధిగా నిర్ధారించారు. ఇది ఈగలతో వ్యాపించే అంటూ వ్యాధిగా పశువైద్యులు చెబుతున్నారు. మండల పశు వైద్యాధికారి సునీల్ శనివారం ఆవును పరిశీలించి వైద్య పరీక